జిల్లా పరిషత్ కార్యాలయంలో మొక్క నాటుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దీపిక, వైస్ చైర్మన్ వెంకటనారాయణ

అనంతగిరి : ఖానాపురంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

హరితోత్సవంలో భాగంగా నార్కట్‌పల్లిలో మొక్క నాటుతున్న నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

నంబికొండ మున్సిపాలిటీలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తదితరులు

ఎస్పీ కార్యాలయంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఎస్పీ, పోలీసు సిబ్బంది

మిర్యాలగూడ రూరల్ : అవంతీపురంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి

హరితోత్సవం

• ఘనంగా హరిత దినోత్సవం • పెద్ద ఎత్తున మొక్కల నాటింపు

భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హరిత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు భాగస్వాములై పట్టణాలు, గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం వచ్చాక పచ్చదనం పెంపునకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు.

సూర్యాపేట పట్టణంలోని గాంధీనగర్‌లో మొక్క పెట్టి మట్టి పోస్తున్న విద్యార్థినులు

సూర్యాపేట పట్టణంలోని గాంధీనగర్‌లో హరితోత్సవంలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, అధికారులు, విద్యార్థులు

చందంపేట : విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, అధికారులు

నాగారం మండలం ఈటూరు గ్రామంలో హరితోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

అడ్డగూడూరు : హరితోత్సవానికి బోనాలు, బతుకమ్మలతో వస్తున్న మహిళలు

నల్లగొండలో హరితోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు

సూర్యాపేట పట్టణంలోని గాంధీనగర్‌లో మొక్క నాటుతున్న విద్యార్థినులు

చెప్పుకోండి

1. వృద్ధాప్యాన్ని అధ్యయనం చేసే శాస్త్రం పేరు ఏమిటి?
2. 'చీమలు' ఎవరి రచన?
3. టైఫాయిడ్ మానవ శరీరంలో ఏ భాగానికి వస్తుంది?

ఒక మొసలి ఆపద

ఒక మడుగులో కొన్ని చేపలు, కప్పలతోపాటు ఒక మొసలి ఉండేది. అది చాలా మంచిది. ఆ మడుగులో ఎన్ని జంతువులు నీళ్ల తాగడానికి వచ్చినా.. ఆ మొసలి ఏమీ అనేది కాదు. ఇతరులు ఇచ్చిన ఆహారంతో, అప్పుడప్పుడూ పండ్లతో కడుపు నింపుకొనేది తప్ప.. జంతు హింస చేసేది కాదు. ఒకసారి ఆ మొసలి బిడ్డ ఒడ్డు పైకి వెళ్లింది. అప్పుడే అనుకోకుండా దానిని ఒక చిరుతపులి మాసి పట్టుకున్నది. అప్పుడు ఆ చిన్న మొసలి.. ''అమ్మా! అమ్మా'' అని బిగ్గరగా అరిచింది. బిడ్డ అరుపులు విన్న మొసలి.. ''అయ్యో! నా బిడ్డకు ఆపద వచ్చింది. నేను ఇంతవరకూ ఎవరికీ హాని చేయలేదు. నాకెందుకు ఈ విపత్తు? నా బిడ్డను చిరుతపులి బారినుంచి ఎలా కాపాడుకునేది?'' అంటూ బాధపడ సాగింది. ఇంతలోనే చిరుతపులి దగ్గరికి దాని బిడ్డ వచ్చింది. ''అమ్మా! అమ్మా! నాకు ఈ రోజు జింక మాంసం కావాలి. ఈ మొసలి మాంసం అక్కర్లేదు. నువ్వు వెంటనే నాకు జింకపిల్ల మాంసం తెచ్చిపెట్టు'' అని అడిగింది. అప్పుడు చిరుతపులి ''అయ్యో బిడ్డా! ఈ మొసలి వేటగాళ్లు జింకలన్నిటినీ వేటాడి.. ఒక్క జింక కూడా కనిపించకుండా చేశారు. అందుకే ఈ మొసలిని మనకు ఆహారంగా పట్టుకున్నాను. ఇది కూడా నేలపైన ఉండటం వల్ల నాకు దొరికింది. ఇదే నీటిలో ఉండి ఉంటే దీనికే నేను భయపడాల్సి వచ్చేది'' అన్నది. అప్పుడు బుల్లి చిరుత.. ''అమ్మా! నాకు అదంతా అనవసరం. ఇప్పుడు నాకు జింక మాంసం తెచ్చిపెట్టు. నేను ఇక్కడికి వచ్చేటపుడు అక్కడ ఒక జింక గెంతుతూ కనిపించింది'' అన్నది. అది విన్న చిరుతపులి మొసలి పిల్లను వదిలిపెట్టి.. జింక వేట కోసం తన బిడ్డ చూపిన వైపు వెళ్లింది. వెంటనే మొసలి పిల్ల 'బతుకు జీవుడా!' అంటూ తిరిగి నీటిలోకి దూకి.. తల్లి దగ్గరికి చేరుకుంది. అప్పుడు, ఆ మొసలి ఎంతో సంతోషించి.. 'నా మంచితనమే బుల్లి చిరుత రూపంలో వచ్చి నా బిడ్డను కాపాడింది. లేకుంటే ఆ సమయంలో చిరుతపులి బిడ్డ రావడం ఏమిటి? జింక మాంసం అడగడం ఏమిటి? దాని మాట విని చిరుతపులి నా బిడ్డను వదిలిపెట్టడం ఏమిటి? ఇదంతా నా మంచితనం వల్లనే జరిగింది' అనుకున్నది. 'ఇకముందు కూడా నేను మంచి పనులే చేస్తాను. అందువల్ల తాత్కాలికంగా కష్టాలు వచ్చినా.. చివరికి మంచే జరుగుతుంది' అనుకొని.. తన బిడ్డతోపాటు నీటి లోపలికి వెళ్లిపోయింది.

• సంగనభట్ల చిన్న రామకిష్టయ్య

ఆకారంబట్టి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి.

పెద్దల మాట

చిన్న పనులను నిర్లక్ష్యంగా చేసేవారు.. జీవితంలో పెద్ద విజయాలను సాధించలేరు.

• ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

ఓంగ్ ట్విస్టర్స్

To begin to toboggan first buy a toboggan, but don't buy too big a toboggan. Too big a toboggan is too big a toboggan to buy to begin to toboggan.

కథ



పిక్చర్ పజిల్

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

daughter

Ex : rat

ఇంగ్లిష్ క్విజ్

What has a face and two hands but no arms or legs?

వింటర్ స్పాంక్స్

మహాదేవోజు సుస్మిత
జక్కాపూర్, సిద్దిపేట జిల్లా.



ఖాళీలను పూరించండి



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com